ప్రజాశక్తి

ఆదివారం 27 నవంబర్ 2022 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

- గ్రాడ్యుటీ, కనీస వేతనాల అమలుకు ఉద్యమం - అంగన్వాడీ రాష్ట్ర 10వ మహాసభ పిలుపు
- బేబిరాణి, సుబ్బరావమ్మ అధ్యక్ష,కార్యదర్శులుగా 89 మందితో నూతన కమిటీ ఎన్నిక

వార్త మెయిన్ పేజీలో

సచివాలయాల్లో అభివృద్ధి పనులు మందగమనం

ముందుకు రాని కాంట్రాక్టర్లు- శ్రద్ధ చూపని అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సచివాలయాలపరిధిలో అభివృద్ధి పనులు మందగమనంగా సాగుతున్నాయి. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యేలకు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞాపనల పరిష్కారం కోసం ఒక్కో సచివాలయానికి ప్రభుత్వం రూ.20 లక్షలు కేటాయించింది. జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాలు 568 ఉన్నాయి. మొత్తంగా రూ.113.60 కోట్లు కేటాయించారు. అయితే ఇప్పటి వరకు 199 సచివాలయాల్లో పనులకు జిల్లా కలెక్టరుకు ప్రతిపాదనలు అందాయి.

199 సచివాలయాల పరిధిలో 598 పనులు చేపట్టేందుకు ప్రతిపాదించగా 469 పనులకు జిల్లా అధికారులు అనుమతిచ్చారు. తెనాలి, గుంటూరు, పొన్నూరు, మంగళగిరి కమిషనర్ల పరిధిలో 69 పనులు ▶ 2లో

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, పాశం రామారావు తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

భారత రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణావు పిలుపునిచ్చారు. శనివారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా స్థానిక లాడ్జిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠికను సామూహికంగా చదివించి, రాజ్యాంగ పరిరక్షణ ▶ 2లో

తక్కువ ధరకు అసలు కొనొద్దు

ధాన్యం సేకరణకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ధాన్యం సేకరణపై వ్యవసాయ, రెవెన్యూ, రైస్‌మిల్లర్లు, ఆర్‌బికె ఇన్‌ఛార్జులు, సివిల్ సప్లయిస్, రవాణా, లీగల్ మెట్రాలజీ, టెక్నికల్ ▶ 2లో

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

తక్కువ ధరకు అసలు కొనొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అసిస్టెంట్లతో శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో వర్క్‌షాప్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ నుండి పంట కోతలు మొదలవుతాయని, పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మించి కొనాలే గానీ తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనొద్దని స్పష్టం చేశారు. రైతుకు 21 రోజుల్లోపే డబ్బులు చెల్లిస్తామన్నారు. వేబ్రిడ్జిల వద్ద రైతు నుండి అదనపు ఛార్జీలు వసూలు చేయొద్దని చెప్పారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పుల గురించి, పూర్తి విధి విధానాల గురించి, ధాన్యం సేకరించడంలో వివిధ శాఖల అధికారులు నిర్వహించాల్సిన పాత్రపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి వివరించారు. జిల్లాలో 1,54,895 ఎకరాల్లో వరి సాగైందని, ఈ ఖరీఫ్‌లో సుమారు 4,06,630 మెట్రిక్ టన్నుల వరి పంట వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అంచనా మేరకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ జరుగవచ్చన్నారు. వర్క్‌షాప్‌లో డిఆర్‌ఒ కె.చంద్రశేఖరరావు, డిఎస్‌ఒ పద్మశ్రీ, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ లక్ష్మీ, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కెవిఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ మౌళిక సూత్రాలకు, లౌకిక స్ఫూర్తికి విరుద్ధంగా బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ అమలులోకి వచ్చి 70 ఏళ్లయినా దళితులు, మహిళలు, పేదలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. రాజ్యాంగంలో పొందు పరిచిన రిజర్వేషన్లను, పేదల హక్కులను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. పౌరులకు రాజ్యాంగం కల్పించిన వ్యక్తిస్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని మంటగలుపుతున్నారన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, జిల్లా నాయకులు ఇ.అప్పారావు, బి.శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ నాయకులు వై.కృష్ణకాంత్, ఎం.కిరణ్ కబీర్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.కిరణ్ పాల్గొన్నారు.

సచివాలయాల్లో అభివృద్ధి పనులు మందగమనం

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలనలో ఉన్నాయి. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 39, గుంటూరు పశ్చిమలో 56, మంగళగిరి 19, పొన్నూరు 81, పత్తిపాడు 18, తాడికొండ 134, తెనాలి 122 పనులు మంజూరు అయ్యాయి. నామినేషన్ పద్ధతిలో 267 పనులకు గాను 216 పనులు పురోగతిలోఉన్నాయి. 202 పనులు టెండరు పద్ధతిలో చేపట్టగా 104 పురోగతిలో ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఇంకా 98 పనులు చేపట్టలేదు. ఈ పనులు మంజూరు చేసిన సమయంలో నామినేషన్ పద్ధతిపై అనుమతి ఇవ్వబోమని ప్రభుత్వం చెప్పింది. తరువాత ప్రజా ప్రతినిధుల వత్తిడి మేరకు రూ.5 లక్షల వరకు నామినేషన్ పద్ధతిపై పనులు చేపట్టేందుకు అనుమతిచ్చారు. దీంతో వైసిపిలోని ద్వితీయశ్రేణి నాయకులు రూ.5 లక్షలలోపు పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చినట్టు చెబుతున్నారు.

టెండరు పద్ధతిలో పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు రావడం ముందుకురావడం లేదు. 2018 లో టిడిపి ప్రభుత్వం హయంలో స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్, ముఖ్యమంత్రి సహాయనిధి పనులకు డబ్బులు రాక కాంట్రాక్టర్లు ఇబ్బంది పడ్డారు. చాలామంది న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మూడేళ్లుగా ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చాలా పనులకు టెండర్లు ఖరారు కావడం లేదని తెలిసింది. దీంతో అధికారులు ప్రత్యామ్నాయం కోసం ప్రభుత్వానికి నివేదిస్తున్నారు.

మరోవైపు ఎమ్మెల్యేలు గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఇంటింటికి వెళ్లి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉందని ఇంకా కొంతమంది ఎమ్మెల్యేలు గడపగడపకు కార్యక్రమంలో ఆసక్తి చూపకపోవడం వల్ల ప్రతిపాదనలు రావడంలేదని తెలిసింది. జిల్లాలో తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ఎక్కువ పనులకు ప్రతిపాదనలు ఇచ్చి ముందజలో ఉన్నారు. ఆమె 157 పనులకు ప్రతిపాదనలు ఇవ్వగా 134 పనులకు అనుమతి లభించింది. తరువాత స్థానంలో తెనాలి నియోజకవర్గం ఉంది. మొత్తం 143 పనులకు ప్రతిపాదనలు ఇవ్వగా 122 పనులకు అనుమతిచ్చారు. మొత్తంగా రూ.113.60 కోట్లకుగాను జిల్లాలో ఇప్పటి వరకు కేవలం రూ.30 కోట్లకే ప్రతిపాదనలు అందాయని తెలిసింది. పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు ఈ అంశంపై దృష్టి సారించడంలేదని చెబుతున్నారు.

'నమ్మించి నట్టేట ముంచిన జగన్'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నమ్మి ఓట్లు వేసిన రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచిన సిఎం జగన్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని సత్తెనపల్లి టిడిపి నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ధ్వజమెత్తారు. ప్రజల సంక్షేమం కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టబోయే చంద్రన్న ఆశయ సాధన యాత్రకు సంఘీభావంగా సత్తెనపల్లి డాక్టర్ కోడెల శివరామ్ ఆధ్వర్యంలో జరుగుతున్న చంద్రన్న ఆశయ సాధన యాత్ర శనివారం నకరికల్లు మండలం కండ్లగుంట గ్రామం నుండి నరసింగపాడు శివాలయం వరకు జరిగింది. శివరాంకు మహిళలు, యువకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి లేకుండా రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని అన్నారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే అంబటిరాంబాబు మంత్రిగా ఉన్నా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఒక ప్రాజెక్టును చేపట్టలేకపోయారని విమర్శించారు.

నేడు జయప్రదకు ఎన్టీఆర్ శతాబ్ది చలనచిత్ర పురస్కార ప్రదానం

ప్రజాశక్తి-తెనాలి: ప్రముఖ సినీనటి, కథానాయిక, మాజీ ఎంపి జయప్రద ఎన్టీఆర్ శతాబ్ది చలనచిత్ర పురస్కారాన్ని అందుకోనున్నారు. పట్టణంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాలను ఏడాది పాటు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా ప్రతి నెలా చివరి శని, ఆదివారాల్లో ప్రముఖ రంగస్థల కళాకారులు, సినీ నటులకు ఎన్టీఆర్ శతాబ్ది రంగస్థల, చలనచిత్ర పురస్కారాలను అందిస్తున్నారు. ఈనేపథ్యంలో 27న సాయంత్రం ఆరు గంటలకు స్థానిక నాజరుపేట ఎన్వీఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించే కార్యక్రమంలో ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ చేతులమీదుగా జయప్రదకు పురస్కారాన్ని అందించనున్నట్లు ఆలపాటి శనివారం తెలిపారు. దర్శకులు ఎ.కోదండరామిరెడ్డి, లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్‌నారాయణ, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, సినీ రచయితలు బుర్రా సాయిమాధవ్, మహ్మద్ సాబీర్‌షా పాల్గొనన్నుట్లు ఆయన తెలిపారు.

3 నుంచి వ్యవసాయ సాంకేతికత సదస్సులు

ప్రజాశక్తి-తాడికొండ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డిసంబర్ 3 నుండి 5 వరకు లామ్‌లో వ్యవసాయ సాంకేతికత 2022 అంశంపై నూతన వ్యవసాయ సాంకేతికతలపై సదస్సు, ప్రదర్శనను నిర్వహించునున్నట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. ఆదాల విష్ణువర్ధన రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు, రైతు మహిళలకు నూతన వ్యవసాయ సాంకేతికతను చేరువ చేయడమే ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

IN THE COURT OF THE IIIrd ADDL. DISTRICT JUDGE : GUNTUR
M.V.O.P. No. 33/2021

Between :
Rapaka Jogulu .... Petitioner
And
T.Durga & Others. .... Respondents
To,
Respondent 1 :
Temperla Durga, D/o Krishna Rao, D.No. 7-186, EBC Colony, Thakkellapadu (V), Pedakakani (M), Guntur - 522509. Owner of Motor Cycle No. AP 39 EJ 8646.

Please take notice that the above mentioned petitioner filed the original petition for compensation for the injuries sustained by him in a motor vehicle accident and the same stands posted to 09-12-2022 at 10.30 a.m for your appearance. If you failed to attend before the Hon'ble court on the above said date, the matter will be decided in your absence as exparte.

K.Venkateswara Rao,
Advocate for Petitioner
D.No. 5-91-21, Parameswari Towers,
Flat No. T-2, 4th Line, Lakshmi Puram,
Guntur. Cell : 9885140700

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE : GUNTUR
M.V.O.P. No. 665/2020

Between :
Shaik Rihana .... Petitioner
And
Shaik Sileman & Others.... Respondents
To,
2nd Respondent :
Sadineni Sreenivasa Rao, S/o Peddaabbai, D.No. 19-15-173/2, 5th Line, Indira Priyadarsini Colony, MainRoad, Guntur - 522 003. Policy Holder of the Lorry AP21 W4789
3rd Respondent : Bajaj Allianz General Insurence Co. Ltd., Rep. by its Divisional Manager, D.No. 6-9-10/a, First Floor, Shri Teja House above Syndicate Bank, 9/2, Arundal pet, Guntur.

Please take notice that the above mentioned petitioner filed the original petition for compensation for the injuries sustained by her in a motor vehicle accident and the same stands posted to 26-12-2022 at 10.30 a.m for your appearance. If you failed to attend before the Hon'ble court on the above said date, the matter will be decided in your absence as exparte.

K.Venkateswara Rao,
Advocate for Petitioner
D.No. 5-91-21, Parameswari Towers,
Flat No. T-2, 4th Line, Lakshmi Puram,
Guntur. Cell : 9885140700

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓఎస్ నెం: 121/2017

1) వి.ఆదిలక్ష్మమ్మ మరియు ఇతరులు..... వాదులు
వర్సెస్
1) వి.చిన్న గురవయ్య మరియు ఇతరులు ..... ప్రతివాదులు

టు,
డి.4.
వర్రా సాయి,
తండ్రి: లేట్ బాలయ్య, వయసు: 23 సం॥లు,
నివాసం: డోర్ నెం: 25-76-34-191-2/2
శ్రీలక్ష్మి నగర్, గుంటూరు టౌన్ మరియు మండలం.
గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాను వాదులు ప్రతివాదులపై ఆస్తి భాగ పంపకాల నిమిత్తం పై కోర్టులో దాఖలు చేసినారు. కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు సమనులు జారీ చేసిననూ ముట్టని కారణంగా పేపరు ప్రకటనకు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున మీరు వాయిదా తేదీ: 15-12-2022 ఉదయం 10:30 గంటలకు కోర్టులో స్వయముగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో కేసు మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా: 15-12-2022 ఇట్లు
మార్కాపురం **ఇ. శారద**
అడ్వకేట్,
మార్కాపురం.

ప్రకటన
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 219/2014 ఇన్ ఐ.ఎ.366/2022

బిట్వీన్
సాదినేని విజయలక్ష్మి ...పిటీషనర్/వాది
ఎదిరి
కొండపనేని శేషగిరిరావు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
నోటీసు టు రెస్పాండెంట్స్ 3 మరియు 5లకు
3వ రెస్పాండెంట్: కొండపనేని శ్రీనివాస్ సన్ ఆఫ్ శేషగిరిరావు, పెనుమూలి గ్రామం, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.
5వ రెస్పాండెంట్: కొండపనేని సీత వైఫ్ ఆఫ్ (లేటు) హనుమంతరావు, పెనుమూలి గ్రామం, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఎన్ని పర్యాయములు నోటీసులు బత్తా కట్టినాను మీరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారు మీకు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసును తెలియపరచవలసినదిగా పై కోర్టు వారు ఆర్డర్ వేసిన పిమ్మట ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు ఈ నోటీసును ఇవ్వడమైనది. సదరు నోటీసు ప్రకారము ది.29-11-2022 ఉదయం 10-30 గంటలకు శ్రీయుత కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, మీ తరుపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా:29-11-2022

ఇట్లు
మందలపు వేణుగోపాలరావు,
తెనాలి **వాది తరపు అడ్వకేట్, తెనాలి,**
తేది:25-11-2022 **సెల్:9848251024.**

అప్పీలు నోటీసు
మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఏ.యస్.నెం.36/2015

బిట్వీన్:-
1.కోమనేని వరఫ్ కోమటి కనకయ్య(డైడ్)
2.కోమనేని వరఫ్ కోమటి హనుమాయమ్మ మరి ముగ్గురు ....అప్పిలెంట్స్
అండ్
1)అభయ కనస్ట్రక్షన్స్ రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్, లేళ్ళ వేణు
2) ఏ.పి స్టేట్ రిప్రజెంటెడ్ బై జిల్లా కలెక్టరు, గుంటూరు ....రెస్పాండెంట్లు
టు
1వ రెస్పాండెంటు:
అభయ కనస్ట్రక్షన్స్ రి.బై మేనేజింగ్ పార్టనర్, లేళ్ళ వేణు, తండ్రి పేరు తెలియదు, హిందువు, వయస్సు 50 సం॥లు, వ్యాపారం, డోర్ నెం.3-117, కొప్పురావూరు క్రాస్‌రోడ్డు, కొప్పురావూరు, కాకాని మండలం, గుంటూరు జిల్లా.

పై వారికి ఇందుమూలముగా తెలియజేయున దేమనగా మీ వగైరాలపై సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు ఫైల్ ఓ.యస్. 108/2007లో కోర్టువారు ది.29-6-2015న ఇచ్చిన తీర్పుపై పై కోర్టులో అప్పిలెంట్లు అప్పీలు చేయగా అప్పీలులో మీ నోటీసు నిమిత్తం ది.27-12-2022 తేదీకి వాయిదా అయి వున్నది. కనుక వాయిదా రోజు ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయముగా లేక ప్లీడరు గారి ద్వారా పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు అప్పీలు తీర్మానము జరుగునని తెలుసుకొనగలరు.

శ్రీ కోర్టు వారి అనుమతితో
వాయిదా 27-12-2022

పేపరు ప్రకటన చేయు నిమిత్తం
ది.05-12-2022 **సం॥డి.బాపయ్య చౌదరి,**
అప్పిలేట్స్ తరపు అడ్వకేటు.

ప్రకటన
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 549/2021 ఇన్ ఐ.ఎ.731/2022

బిట్వీన్
గోగినేని రామమోహనరావు ...పిటీషనర్/వాది
ఎదిరి
తాళ్లూరి జక్రయ్య (మృతి) మరియు 5 ఇతరులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
నోటీసు టు రెస్పాండెంట్స్ 3 నుండి 6లకు
3వ రెస్పాండెంట్: తాళ్లూరి చైతన్య సన్ ఆఫ్ (లేటు) జక్రయ్య, డోర్.నెం.20-36-21/1, లైబ్రరీ రోడ్డు, చినరావూరు, తెనాలి.
4వ రెస్పాండెంట్: తాళ్లూరి రవికిరణ్ సన్ ఆఫ్ (లేటు) జక్రయ్య, డోర్.నెం.20-36-21/1, లైబ్రరీ రోడ్డు, చినరావూరు, తెనాలి.
5వ రెస్పాండెంట్: తాళ్లూరి రవితేజ సన్ ఆఫ్ (లేటు) జక్రయ్య, డోర్.నెం.20-36-21/1, లైబ్రరీ రోడ్డు, చినరావూరు, తెనాలి.
6వ రెస్పాండెంట్: తాళ్లూరి నీలిమ, డాటర్ ఆఫ్ (లేటు) జక్రయ్య, డోర్.నెం.20-36-21/1, లైబ్రరీ రోడ్డు, చినరావూరు, తెనాలి.

పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఎన్ని పర్యాయములు నోటీసులు బత్తా కట్టినాను మీరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారు మీకు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసును తెలియపరచవలసినదిగా పై కోర్టు వారు ఆర్డర్ వేసిన పిమ్మట ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు ఈ నోటీసును ఇవ్వడమైనది. సదరు నోటీసు ప్రకారము ది.28-11-2022 ఉదయం 10-30 గంటలకు శ్రీయుత కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, మీ తరుపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా:28-11-2022

ఇట్లు
మందలపు వేణుగోపాలరావు,
తెనాలి **వాది తరపు అడ్వకేట్, తెనాలి.**
తేది:25-11-2022 **సెల్:9848251024.**

ప్రకటన
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 555/2021 ఇన్ ఐ.ఎ.746/2022

బిట్వీన్
ఆలపాటి సాయిప్రతాప్ **@** సాయిప్రవీణ్ ...పిటీషనర్/వాది
ఎదిరి
తాళ్లూరి జక్రయ్య (మృతి) మరియు 5 ఇతరులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
నోటీసు టు రెస్పాండెంట్స్ 3 నుండి 6లకు
3వ రెస్పాండెంట్: తాళ్లూరి చైతన్య సన్ ఆఫ్ (లేటు) జక్రయ్య, డోర్.నెం.20-36-21/1, లైబ్రరీ రోడ్డు, చినరావూరు, తెనాలి.
4వ రెస్పాండెంట్: తాళ్లూరి రవికిరణ్ సన్ ఆఫ్ (లేటు) జక్రయ్య, డోర్.నెం.20-36-21/1, లైబ్రరీ రోడ్డు, చినరావూరు, తెనాలి.
5వ రెస్పాండెంట్: తాళ్లూరి రవితేజ సన్ ఆఫ్ (లేటు) జక్రయ్య, డోర్.నెం.20-36-21/1, లైబ్రరీ రోడ్డు, చినరావూరు, తెనాలి.
6వ రెస్పాండెంట్: తాళ్లూరి నీలిమ, డాటర్ ఆఫ్ (లేటు) జక్రయ్య, డోర్.నెం.20-36-21/1, లైబ్రరీ రోడ్డు, చినరావూరు, తెనాలి.

పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఎన్ని పర్యాయములు నోటీసులు బత్తా కట్టినాను మీరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారు మీకు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసును తెలియపరచవలసినదిగా పై కోర్టు వారు ఆర్డర్ వేసిన పిమ్మట ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు ఈ నోటీసును ఇవ్వడమైనది. సదరు నోటీసు ప్రకారము ది.02-12-2022 ఉదయం 10-30 గంటలకు శ్రీయుత కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, మీ తరుపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా:02-12-2022

ఇట్లు
మందలపు వేణుగోపాలరావు,
తెనాలి **వాది తరపు అడ్వకేట్, తెనాలి.**
తేది:25-11-2022 **సెల్:9848251024.**

భారత రాజ్యాంగం స్ఫూర్తిదాయకం

జిల్లాలో ఘనంగా అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భారతీయులకు రాజ్యాంగం అత్యంత పవిత్రమైందని పలువురు వక్తలుపేర్కొన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలు గుంటూరు నగరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైసిపి ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీలు ఎల్.అప్పిరెడ్డి, డొక్కామాణిక్య వర ప్రసాద్, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యేలు మద్దాలిగిరి, ముస్తాఫా, మిర్చియార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నంలు మాట్లాడుతూ, పేద బడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారని తెలిపారు. అందుకోసం తన జీవితాన్నే ధారపోసిన దార్శనికుడని కొనియాడారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు ఎం. శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, పార్టీ నేతలు బందా రవీంద్రనాథ్, గులాం రసూల్, పి.చైతన్య,ఎ. జోసఫ్, పి.శ్రీనివాసరావు, ఎం.రాజాయాదవ్, కాకి శ్రీనివాసరావు, సోమి కమల్, కార్పొరేటర్లు ఈ.వెంకటకష్ణ, ఎ.సంతోష్, డి.వంశి తదితరులు పాల్గొన్నారు. **తాడేపల్లి:** భారతరాజ్యాంగం స్ఫూర్తిదాయకమని రాజ్యాంగ స్థితిని కాపాడుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ ఎం.హనుమంతరావు తెలిపారు. శనివారం భారతరాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్, ఏకలవ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.డేవిడ్‌రాజు, జిల్లా సోషల్‌మీడియ కన్వీనర్ మేకా వెంకటరామిరెడ్డి, ఎం.ప్రకాష్, సిహెచ్.దుర్గారావు, సయ్యద్ రసూల్, తదితరులు పాల్గొన్నారు. **వ్యాసరచన పోటీలు**:తాడేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వాతంత్రోద్యమ నాయకుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాయల సుబ్బారావు, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, వెంకట్రామయ్య, అరుణకుమారి, పద్మజ, సౌందర్యరాజ్యలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. **మేడికొండూరు :** మేడికొండూరు మండలం సిరిపురం గ్రామపంచాయతీలో రాజ్యాంగ దినోత్సవ సభలో ఇఒ పిఆర్‌డిపి రవికుమార్ ప్రసంగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బందెల రమేష్ , గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **పొన్నూరు రూరల్ :** పొన్నూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ యన్. రాధ రాజ్యాంగ నిర్మాత డా.బి .ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

తుళ్లూరు : రాయపూడి వైఎస్‌ఆర్ విద్యుత్ భవన్‌లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్‌డిఎ ఎస్ ఈ (విద్యుత్ శాఖ) ఎం సత్యానందం ప్రసంగించారు. అమరావతి దళిత జెఎసి నాయకులు తుళ్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద, దళితవాడ లో ఉన్న బి ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అమరావతి దళిత,మహిళా జెఎసి కన్వీనర్లు గడ్డం మార్టిన్ బాబు,అంకం సువర్ణ కమల,చేకుర్తి రవి,మేరిగ నాగేశ్వరరావు,టి రవి,సరిగల డేవిడ్ పాల్గొన్నారు. **ఫిరంగిపురం :**ఎంపిపి కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా సీఎం జగన్ పాలన ఉంద అన్నారు ఎంపీపీ షేక్ షహీల నర్గీస్ సలీం, తహసిల్దార్ ఎంపీడీవో ఎంపీపీ జడ్పిటిసి తదితరులు పాల్గొన్నారు. **పెదనందిపాడు:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కాకుమాను మండల పరిధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (చర్చి కాంపౌండ్)లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అప్పాపురం గ్రామ సర్పంచ్ పొందుగల ఆచారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు రాజ్యాంగ పీఠికను పఠనం చేశారు. విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగినది. **తాడేపల్లి రూరల్ :**మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్లో,72వ రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప, వ్యాయామ ఉపాధ్యాయులు కే కాంతారావు, కే లక్ష్మీనారాయణ, బుజ్జి బాబు, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. **తెనాలి:**స్థానిక ఎన్‌ఆర్‌కే అండ్ కేఎస్సార్ గుప్త డిగ్రీ కళాశాల్లో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ గోగినేని విజయకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత రణరంగ చౌక్‌లోని అమరవీరుల స్థూపాలకు నివాళులర్పించారు. రాజ్యాంగం ప్రాధాన్యతను హిస్టరీ అధ్యాపకులు ఎం.ధశరధరామిరెడ్డి వివరించారు. అలాగే స్థానిక ఎత్తింశెట్టవారిపాలెంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ స్టూడెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు దారా రామకృష్ణ విద్యార్థులతో కలిసి నివాళులర్పించారు. **మంగళగిరి :** పట్నంలో గల అంబేద్కర్ విగ్రహానికి టిడిపి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పట్టణ ఎస్ఐలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఎమ్మెల్యే ఆళ్ల కార్యాలయంలో, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, టిడిపి నాయకులు తోట పార్థసారథి, భోగి వినోద్, జి పిచ్చి రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ పీఎం లక్ష్మీపతిరావు, సెక్రటరీ పి శ్రీనివాసరావు, పట్టణ ఎస్ఐలు నారాయణ ,మహేందర్లు పాల్గొన్నారు. స్థానిక మంగళగిరిలోని గౌతమ బుద్ధ రోడ్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్ ఆధ్వర్యంలో 73వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ జరిగింది. కొల్లిపర : రాజ్యాంగ స్ఫూర్తతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని దావులూరు సర్పంచ్ అంబటి సంధ్యారాణి అన్నారు 73వ ఆమోద దినోత్సవాన్ని మండల పరిధిలోని దావులూరు గ్రామ సచివాలయంలో నిర్వహించారు. **తెనాలి:**స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని వైసిపి నాయకులు నిర్వహించారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎ. కిరణ్‌కుమార్,మహ్మద్ గౌస్, సుభాని, కె.వెంకటేశ్వరరావు, ఎ.వెంకటకోటయ్య, పి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు. **ఎఎన్‌యు:** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల వద్ద 76వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని విసి రాజశేఖర్ ప్రారంభించారు. **చేబ్రోలు :** చేబ్రోలు చెరువులోపాలెం లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్, వైయస్సార్ సిపి యువత మండల పరిషత్తు అధ్యక్షులు కొక్కిలిగడ్డ సాహితీ సందేశమును చదివి ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమంలో బాణాల విజయ్, పల్లెపాటి కోటేశ్వరరావు, కొలకలూరి బుల్లిబాబు, ఉన్నవ హనుమంతరావు, కోడూరు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

గుంటూరు లాడ్జి సెంటర్

తాడేపల్లి

వడ్డేశ్వరం

ఫిరంగిపురం

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న ఆనంద్‌బాబు

రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు

నక్కా ఆనంద్‌బాబు ఆరోపణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం అమలు కావడంలేదని రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని మాజీమంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు ఆరోపించారు. గుంటూరులోని తన నివాసంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం అమలు దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వైసిపి ప్రతి విషయంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. గతంలో ఏ సిఎం అయినా దళితులు, బడుగు వర్గాలకు మేలైన పథకాలు అమలు చేసే వారని కానీ ఇప్పుడు వారి పథకాలన్నీ రద్దుచేశారని తెలిపారు. టిడిపి హయంలో అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని అమలు చేయగా మూడేళ్ల పాటు ఈ పథకాన్ని నిలిపివేశారని తెలిపారు. ఇటీవల అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్యాదీవెన పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. వైసిపి పాలనలో శాసన మండలి చైర్మన్ పైనే దాడి చేసేందుకు ప్రయత్నించారని,కార్యనిర్వాహక వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని, న్యాయ వ్యవస్థకు దురుద్దేశాలు ఆపాదిస్తూ ప్రచారం చేశారని తెలిపారు. మీడియాపై కూడా వేధింపులు పెరిగాయన్నారు. అంబేద్కర్ చెప్పిన సమానత్వ హక్కులు ఈ రాష్ట్రంలో అమలు కావటం లేదన్నారు. రాష్ట్రంలో దళితులకు వాక్ స్వాతంత్ర్యం హక్కు జీవించే హక్కులు లేకుండా చేశారని అన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు పెట్టివేధిస్తున్నారని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-ఫిరంగిపురం

రికార్డులను పరిశీలిస్తున్న ఎ.శ్రావణ్‌బాబు

వరల్డ్ బ్యాంక్ టీం విజిట్ లో భాగంగా స్థానిక మండలంలోని నుదురుపాడు గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం గుంటూరు జిల్లా నోడల్ ఆఫీసర్ ఏ శ్రావణ్ బాబు తనిఖీలు నిర్వహించారు. మండలంలో నుదురుపాడు పిహెచ్‌సి పరిధిలో మేరికపూడి ,113 తాళ్లూరు అమీనాబాద్, రేపూడి గ్రామాలలో ఆరు పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం, శానిటేషన్, తాగునీరు ,ఎస్సీ బీసీ హాస్టల్స్‌లో తనిఖీ నిర్వహించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో నుదురుపాడు పిహెచ్‌సి సెంటర్ డాక్టర్ ఫరీనా బేగం, డాక్టర్ సిహెచ్ యాని గ్రేస్, సిహెచ్‌ఓ ఎన్‌వి లక్ష్మి ,ఎన్‌ఎమ్‌హెచ్‌పి లు హెచ్‌వీలు, ఏఎన్‌ఎంలు ,ఆశా వర్కర్స్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-తాడికొండ

బస్సును ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం మండలంలోని నిడుముక్కల దర్గా వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లామ్ గ్రామానికి చెందిన ఖాసిం షా నిడుముక్కల నుండి లామ్ వెళ్తుండగా గుంటూరు నుండి క్రోసూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వచ్చి ఢీ కొన్నాడు. ఖాసిం షా ముఖానికి,కాలికి తీవ్ర రక్త గాయాలయ్యాయి, చికిత్స నిమిత్తం 108లో వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరసింహులు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఫిరంగిపురం

గుర్తుతెలియని వ్యక్తి మృతి సంఘటన ఫిరంగిపురం గ్రామంలోని హనీ హోటల్ పక్కన శనివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మృతుడికి కుడి చేతిపై సూర్య అని పచ్చబొట్టు ఉందని ఇతని అచూకి తెలిసిన వారు పట్టణ పోలీస్ స్టేషన్ నెం-08641257233కు గాని, 944900876నెంబర్‌లకు సంప్రదించాలని తెలిపారు.

'జనజాగృతి'లో స్థానికులతో మాట్లాడుతున్న ఆలపాటి

పేదల పొట్ట కొడుతున్న వైసిపి

ప్రజాశక్తి-కొల్లిపర:పేద ప్రజల ప్రభుత్వం అంటూనే వైసిపి ప్రభుత్వం పేదల పొట్ట కొడుతుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. జన జాగృతి యాత్రలో భాగంగా శనివారం మండలంలోని అన్నవరపు లంక గ్రామంలో పర్యటించి పార్టీ కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు భీమవరపు చిన్న కోటిరెడ్డి, భీమవరపు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, జి.గోవర్ధన్ రెడ్డి, దాసు, పి.మల్లయ్య, వెంకటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు

దుప్పట్లు పంపిణీ చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

నిరుపేదలకు దుప్పట్లు పంపిణి

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ దగ్గర వడ్డీముక్కల రోడ్‌లోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఉన్న పేదలకు, నిరాశ్రయులకు, యాచుకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్, కార్యదర్శి గుడివాడ పవన్, కోశాధికారి పెరవల్ నరేంద్ర కుమార్ ,సహాయ కార్యదర్శి రాజనాల యశ్వంత్ తేజ ,తిరుమల శెట్టి సీతారామయ్య ,బండారు హరీష్, కెవిఆర్ ఫౌండేషన్ విజయ్ పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

క్రీడా స్ఫూర్తితో ఆడండి

సీఎం క్రికెట్ కప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నరసరావుపేట

క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యం మెరుగు పడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక సత్తెనపల్లి రోడ్డులోని జిల్లా క్రీడా ప్రాంగణంలో పల్నాడు జిల్లా సేఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న సీఎం క్రికెట్ కప్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సీఎం కప్పుకు సంబంధించిన కబడ్డీ, వాలీబాల్, టెన్నిస్, క్రికెట్ పోటీలకు సుమారు రూ. 50 లక్షల బహుమతిగా కేటాయించారని తెలిపారు. మొదటి స్థానం పొందిన వారికి రూ.3 లక్షలు, 2వ స్థానం పొందిన వారికి రూ. 2 లక్షలు, మూడో స్థానం పొందిన వారికి రూ.1 లక్ష నగదును బహుమతిగా ప్రకటించ డం జరిగిందన్నారు. క్రీడాకారులు రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జడ్పిటిసి పి.చిట్టిబాబు, ఎంపిపి ఎం. శ్రీనివాసరావు, క్రికెట్ కోచ్‌లు, స్టేడియం సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయండి

3న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభ

ప్రజాశక్తి-నరసరావుపేట

వచ్చే నెల 3న నరసరావుపేట కోటప్పకొండ రోడ్డులోని ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగే ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి సిఐటియు అనుబంధం పి. శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల కార్యాలయంలో శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థ సంరక్షణ కోసం పని చేస్తున్న కార్మికుల సమస్యలపై నిర్లక్ష్య వైఖరి తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలు చేసి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ 3న జరిగే మహాసభలో ముఖ్యఅతిథులుగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.బాలకాశి, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో యూనియన్ నర్సరావుపేట డివిజన్ కార్యదర్శి బి.రాజశేఖర్, వై వెంకటేశ్వర్లు, కరీముల్లా పాల్గొన్నారు.

దిగుబడి దిగులు

- ముంచిన పత్తి • ఎకరాకు 2 క్వింటాళ్ళకు మించని దిగుబడి
- కూలీల ఖర్చులూ రాలేదని రైతుల ఆవేదన

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల పరిసర గ్రామాలలో అత్యధిక శాతం రైతులు ఈ ఏడాది పత్తి పంట వైపు మొగ్గు చూపారు. గత ఏడాది మిర్చిలో జరిగిన నష్టం, పత్తికి మంచి ధర పలకటం రైతులను పత్తి సాగు వైపు చూసేలా చేసింది. ఈ ఏడాది పత్తి సాగు చేసిన రైతులు అకాల వర్షాలు, వాతావరణ పరిస్థితులు తదితర కారణాల వల్ల దిగుబడులు రాక నిండా మునిగిపోయినారు. మాచర్ల వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయ పరిధిలో సుమారు1.70 లక్షల ఎకరాలలో పత్తి పంట సాగు చేశారు. ఒక్క వెల్దుర్తి మండలంలోనే సుమారు 25 వేల ఎకరాల పత్తి సాగు అయింది. ఇందులో నీటి వసతి ఉన్న కొన్ని పొలాల్లో వేసవిలోనే సాగుకు వెళ్ళగా, ఎక్కువ శాతం రైతులు అదునులోనే పత్తి పంట సాగు చేశారు. సుమారు ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టారు. రెండు క్వింటాళ్ల దిగుబడి రావడంతో రైతుల బాధ అంతా ఇంతా కాదు. మనిషి ఎత్తు కంటె ఎత్తుగా ఎదిగిన చేలను వదిలివేయలేక, ఇంకా దిగుబడి వస్తుందేమోనని చివరి ఆశతో రైతులు ఎదురుచూస్తున్నారు.

శాస్త్రవేత్తలకు వివరిస్తా..

వ్యవసాయ శాఖ అధికారి పుల్లారెడ్డి మాట్లాడుతూ ఈ పరిస్థితులపై వ్యవసాయ శాస్త్రవేత్తలకు వివరించి మండల పరిధిలో పర్యటన జరపాలని కోరినట్లు తెలిపారు. రైతులు డిమాండ్ చేస్తున్నట్లు కూడా పై అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు.

కాసినవి కాసినట్లు కుళ్ళిపోయాయి..

వెల్దుర్తి మండలం శిరిగిరిపాడుకు చెం దిన రైతు నారోజు వెంకటేశ్వర్లు మాట్లా డుతూ రెండు ఎకరాల పత్తి వేశానని, ఇప్పటి వరకు ఎకరానికి రూ.30 వేలు పెట్టుబడిగా పెట్టినట్టు చెప్పారు. కాసిన కాయలు కాసినట్లు కుళ్ళిపోవడంతో ఎక్కువ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన సొంత భూమి కావటం వలన కౌలు ఖర్చు లేదని, క్వింటాన్నర పత్తి వచ్చిం దని కూలీల ఖర్చుల కూడా రాలేదని వాపోయారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ ప్రాం తంలో పర్యటించి రైతులకు జరిగిన నష్టంపై పరిశీలన జరపాలని కోరారు. తనది మెట్ట పొలం కావడంతో నీరు అవసరమైతే పక్క పొలాల నుండి తీసుకునేవాడినని, ఈ ఏడాది కురిసిన వర్షాలు సరిపోయినట్లు వివరించారు. దిగుబడి మాత్రం దారుణంగా ఉందన్నారు.

దిగుబడి ఆశతో మందులు కొడుతున్నాం

మరో రైతు షేక్ ఖాదర్‌వలి మాట్లా డుతూ చెట్టు ఏపుగా పెరిగాయని, ఇప్పటికి గూడ, కాయ వస్తోంది కాని వచ్చిన కాయ కుళ్ళిపోతోందని, ఇంకా ఎమైనా దిగుబడి వస్తుందే మోననే ఆశతో మందులు కొడుతున్నట్లు చెప్పారు. ఎకరాకు క్వింటాన్నర దిగుబడి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 25 మంది కూలీలను పెడితే 3 బోరాల పత్తి విరిచారని, 3 బోరా లలో క్విం టాల్ పత్తి కూడా రాలేదని వాపోయారు. వాళ్ళ కూలీ రూ. 7 వేలు, పత్తి ఖరీదు రూ.6 వేలు ఉంటుందని చెప్పారు.

చేనుకు వెళాదమంటేనే భయమేస్తోంది..

వెల్దుర్తికి చెందిన రైతు పులుసు హనిమిరెడ్డి మాట్లా డుతూ, ఐదు ఎకరాల పత్తి వేశానని, ఎకరాకు రెండు క్వింటాళ్ల దిగుబడి కూడా రాలేదని చెప్పారు. చేనుకు వెళదామంటేనే భయమేస్తోందన్నారు. క్వింటాల్ పత్తి ధర రూ.6 వేలు ధర పలుకుతోందని, రెండు క్వింటాళ్లకు రూ.12 వేలు వస్తాయని, ఈ డబ్బులు కూలీలకు కూడా సరిపోవని అన్నారు. ఎకరాకు కౌలు రూ.15 వేలు, పెట్టుబడిగా రూ.40 వేలు పెట్టినట్లు వివరించారు. చాల దారుణమైన పరిస్థితులు ఎదుర్కొంటు న్నామంటూ హనిమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

రసవత్తరంగా కోడి పందేలు

- బ్రహ్మనాయుడు కోడి, నాగమ్మ కోడి పోరు
- ఆచారవంతుల కత్తి సాము

ప్రజాశక్తి- కారెంపూడి

మండల కేంద్రమైన వీర్ల దేవాలయం ప్రాంగణంలో శనివారం పల్నాటి కోడి పందేల ఘట్టం రసవత్తరంగా సాగింది. అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కోడి పోరు జరిగింది. బ్రహ్మ నాయుడు కోడి చిట్టి మల్లును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నాగమ్మ కోడి శివంగి డేగను మండల వైసిపి కన్వీనర్ సుబ్రహ్మణ్యం పట్టుకుని పందేలు నిర్వహించారు. రెండుసార్లు బ్రహ్మనాయుడు కోడి గెలుపొందింది. మూడోసారి మాయతో నాగమ్మ కోడి గెలుపొందింది. ఆచార వంతులు తమ ఆచారం పోకుండా ఉండేందుకు కత్తి సాము చేశారు. వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రత్యేక ఉత్సవాలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవయ్యవారు, పీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ్,ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డి కాశీ విశ్వనాథం, ఎంపిపి మేకల శారద శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి షేక్ షఫీ,షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు. కోడిపోరు ఘట్టంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సీఐ దార్ల జయకుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

నీట మునిగిన 20 ఎకరాల మిర్చి పొలం

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండల కేంద్రమైన రొంపిచర్లలో మిర్చి పొలా లు నీటమునిగాయి. అద్దంకి బ్రాంచ్ కెనాల్ పరిధిలోని తంగెడమల్లె మేజర్ కాలువ నీటి ఉధృతికి రైతులు సాగు చేస్తున్న మిర్చి పొలాలు నీట మునిగాయి. శనివారం తెల్లవారు జామున పొలాలకు వెళ్ళిన రైతులు తాము సాగు చేస్తున్న మిర్చి పంట నీటమునగడంతో వారు ఆం దోళన చెం దారు. సుమారు 20 ఎకరాలకు పైగా పొలాల్లో రైతులు సాగు చేస్తున్న మెట్ట పైర్లు నీటమునిగాయి. ఏపుగా పెరిగిన మిర్చి పొలాల్లో కాలువలో నుండి వస్తున్న నీటి ఉధృతికి ఆపేందుకు రైతులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకూ ఎకరానికి లక్ష రూపా యలకు పైగా పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్నామని, ఇప్పుడు కాలువలో నుండి నీరు రావడం వల్ల పైరు దెబ్బతింటుం దని అన్నారు. రైతులు ఈ విషయాన్ని ఎన్.ఎస్.పి.అధికారులకు తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి మేజర్ కాలువ వద్దకు వచ్చి నీటిని నిలిపివేయడంతో రైతులు ఊపిరి పీల్చు కున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు.

అధికారంలోకి వస్తే వీర్ల దేవాలయం అభివృద్ధి

ప్రజాశక్తి-కారెంపూడి

ఎన్నో సంవత్సరాలుగా పల్నాటి వీరారాధనోత్స వాలు అంతరాయం లేకుండా జరుపు కున్నందుకు ఆచారవంతులకు, పీఠాధిపతులకు ఆయన అభినందనలు తెలిపారు. స్థానిక వీర్ల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సుమారు 1500 మందితో పేటసన్నగండ్ల గ్రామం నుండి వీర్ల దేవాలయం వరకు భారీ ర్యాలీతో ఆయన తరలి వచ్చారు. ఈ సందర్భంగా విలే కరులతో బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఉత్సవాలకు ఆచార వంతులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఐదు రోజులపాటు తమ మొక్కుబడులు తీర్చు కుంటున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పల్నాటి వీరారాధన ఉత్సవాలు రాజకీయానికి అతీతంగా జరగాలన్నారు. అయితే, కొందరు వ్యక్తులు రాజకీయం చేస్తున్నారని దుయ్య బట్టారు. టిడిపి అధికారంలోకి వస్తే వీర్ల దేవాలయాన్ని అభివృద్ధి చేసి, పర్యాటక కేంద్రంగా అబివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు ఆచారవంతుల కోసం ప్రత్యేక వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు.

వ్యాపారస్తులకు లైసెన్స్‌లు తప్పనిసరి

ప్రజాశక్తి -నకరికల్లు

లైసెన్స్ లను పరిశీలిస్తున్న జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీనారాయణ

పల్నాడు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మి నారాయణ నకరికల్లులోని కిరాణా దుకాణాలపై శనివారం దాడులు నిర్వహించారు. ప్రతి దుకాణం లైసెన్స్‌ను పరిశీలించారు. ఈ సం దర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వ్యాపారం చేసేవారు తప్పనిసరిగా లైసెన్సులు పొందాలన్నారు. రీసైక్లింగ్ చేసిన నూనె ను, ప్రజాఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులను విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గడువు తీరిపోయిన వస్తువులను రోడ్లపై పారవేస్తే వారికి జరిమానా విధించి, లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. కొనుగోలుదారులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు.

36 వేల మంది

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్

నాడు-నేడు పాఠశాలల్లో వాచ్‌మెన్‌ల ఏర్పాటు

జనవరి నుంచి పదవతరగతి విద్యార్థులకు అల్పాహారం

జెడ్‌పి ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా వెల్లడి

స్టడీ మెటీరియల్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జడ్‌పి ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జగనన్న విద్యా జ్యోతి కార్యక్రమం క్రింద ఉమ్మడి గుంటూరు జిల్లాల పదవ తరగతి విద్యార్థుల సౌకర్యార్థం ప్రచురించిన స్టడీ మెటీరియల్ 2022 -23 పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ హెనీ కత్తెర క్రిస్టినా, శాసన మండలి సభ్యులు కే.ఎస్. లక్ష్మణ రావులతో కలసి శనివారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిధులు ఇబ్బందిగా ఉన్నప్పటికి రూ. 61 లక్షలతో 36 వేల పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ పుస్తకం విద్యార్థులకు ఆల్ ఇన్ వన్‌గా ఉపయోగ పడుతుందని తెలిపారు. వారు బాగా చదివి మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలనే ఉద్దేశంతో పుస్తకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది జనవరి ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్‌లో న్యూట్రిషియన్ ఫుడ్ జిల్లా పరిషత్ తరపున అందిస్తామన్నారు. నాడు నేడు చేపట్టిన స్కూల్స్‌కు నైట్ వాచ్ మెన్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితికి ఎదగాలని హితవు పలికారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞను చేయించారు. జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ హెనీ కత్తెర క్రిస్టిన చొరవతో ఉమ్మడి జిల్లాలోని పదవ తరగతి విద్యార్థుల సౌకర్యార్థం స్టడీ మెటిరియల్ ను తయారు చేయించడం అభినందనీయమన్నారు. కోవిడ్ కారణాలతో గత ఏడాది పదవ తరగతి ఉత్తీర్ణత తక్కువుగా ఉందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటిరియల్ లోని అంశాలను ఆకళింపు చేసుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. శాసన మండలి సభ్యులు కెఎస్ లక్ష్మణ రావు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు లబ్ది చేకుర్చాలనే ఉద్దేశంతో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ హెనీ కత్తెర క్రిస్టిన సుమారు రూ.61 లక్షలు వెచ్చించి 36 వేల కాపీలతో స్టడీ మెటిరియల్ రూపొందించడం అభినందనీయమన్నారు. గత ఏడాది కరోనా వల్ల స్టడి మెటిరియల్‌ను వారికి అందించకపోవడం, కరోనా ప్రభావంతో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం కూడా తక్కువగా వుందని తెలిపారు. పల్నాడు జిల్లా డీఆర్‌ఒ వినాయకం, జిల్లా పరిషత్ సిఇఒ శ్రీనివాస రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ ఛైర్ పర్సన్ బత్తుల అనురాధ, డిఇఒ శైలజ, వెంకటప్పయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

స్మార్ట్ ఐడియా ఛాలెంజ్‌లో ఆర్‌విఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు విద్యతో పాటు దేశ ప్రగతిలో, సమాజ శ్రేయస్సులో భాగస్వాములు కావాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలెజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కళాశాలలోని ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అండ్ మేనేజెమెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎమ్.వి.పి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సమాజంలోని ప్రజల రోజువారీ జీవితంలో వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల ఆలోచనలతో, వారిలోని ప్రతిభను బయటికి తీసి, వారిని స్వశక్తితో అంకుర పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహించేందుకు స్మార్ట్ ఐడియా ఛాలెంజ్ పేరుతో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొని విద్య , వ్యవసాయం, ఆటోమిషన్, డ్రోన్, తదితర అంశాలపై వీడియో డాక్యుమెంటరీ ప్రదర్శించారు. వీటిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు, ప్రోత్సాహక నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఏటుకూరు లే అవుట్‌ను సందర్శించిన కమిషనర్

అధికారులకు సూచనలిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు : పేదలందరికీ ఇళ్ల పథకంలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలు వేగంగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఏటుకూరులోని జగనన్న లే అవుట్‌ను సందర్శించి, ఇళ్ళ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఇంటి నిర్మాణానికి నీటి వసతి, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, లబ్ధిదారులు త్వరగా ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి, డిసెంబర్ నాటికి గృహ ప్రవేశాలు చేసేలా చూడాలన్నారు. లే అవుట్‌కు వచ్చే ప్రధాన రహదారి, ఇతర ముఖ్యమైన రహదార్ల మరమ్మతులు చేపట్టాలని హౌసింగ్ ఈఈ ని ఆదేశించారు. కాంట్రాక్టర్ ప్రతి రోజు 30 ఇళ్ల బేస్మెంట్ లెవల్ ఇచ్చేలా చూడాలని హౌసింగ్ అధికారిని ఆదేశించారు. అనంతరం ఇళ్ల నిర్మాణ పనులు పర్యవేక్షణకు నిరంతరం లేఅవుట్‌లో ఉంటున్న హౌసింగ్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులకు స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎమినిటి కార్యదర్శుల ద్వారానే రిబ్బన్ కట్‌చేసి ప్రారంభింపచేశారు. కార్యక్రమంలో జిఎంసి ఎస్‌ఈ భాస్కర్, ఈ.ఈ. కొండా రెడ్డి, డి.ఈ.ఈ శ్రీనివాసరెడ్డి, కళ్యాణరావు పాల్గొన్నారు.

నగర ప్రజలు సర్వేలో పాల్గొనాలి

కేంద్ర ప్రభుత్వ సిటిజన్ పర్స్పషన్ సర్వేలో గుంటూరు నగరానికి మెరుగైన ర్యాంక్ వచ్చే విధంగా నగర ప్రజలు భాగస్వాములు కావాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటన ద్వారా కోరారు. నగర అభివృద్ధి, మౌలిక వసతులు, ఇతర అంశాలపై సర్వే జరుగుతుందన్నారు. సర్వే మేరకు నగరానికి మంచి ర్యాంక్ వస్తే పలు అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందన్నారు. కావున నగర ప్రజలు ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొనాలని కోరారు. సర్వే కోసం eo12022.org లో లాగిన్ అయ్యి యుఎల్బి కోడ్ 802981 నమోదు చేసి పాల్గొనాలని తెలిపారు.

పోరాటాలకు పిలుపు



వీక్షణం

పోరాటాలకు పురిటిగడ్డ ఉమ్మడి గుంటూరు జిల్లా మరో సారి దేశ, రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు వేదిక అయింది. అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్, కౌలు రైతు సంఘం 3వ రాష్ట్ర మహాసభ, అంగన్ వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ 10వ రాష్ట్ర మహాసభ గత వారం రోజుల వ్యవధిలో జిల్లాలో జరిగాయి. అఖిల భారత్‌కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 19, 20 తేదీల్లో స్థానిక బ్రాడీపేటలోని పి.ఎల్.రావు భవన్‌లో జరిగాయి. 2020లో బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పోరాటం చేసిన రైతు సంఘాల్లో కీలక భూమిక పోషించిన ఎఐకెఎస్ భవిష్యతు పోరాటాలపై గుంటూరు వేదికగా నిర్వహించిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో చర్చించింది. ఢిల్లీ సరిహద్దులో 2020 నవంబరు 26 నుంచి రైతుల నెలల పోరాటం మొదలు కాగా 13నెలల తరువాత 2021 నవంబరు 19న మూడు చట్టాలను కేంద్రం రద్దు చేసింది. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై జాతీయ కౌన్సిల్ సమావేశంలో చర్చించారు. ఆ హామీల అమలుతో పాటు రైతాంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్య పరిష్కారం కోసం దేశ వ్యాప్తంగా రెండో దశపోరాటం చేయాలని గుంటూరులో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎఐకెఎస్ నాయకులు నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభం చిక్కుకుందని, దేశ వ్యాప్తంగా కోట్లాది మంది రైతుల కుటుంబాల్లో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని సమావేశం అభిప్రాయపడింది. పంటల ఉత్పత్తి వ్యయానికి 50శాతం అధికంగా కేటాయిస్తూ మద్ధతు ధర చట్టం చేయాలని, విద్యుత్ సంస్కరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, ప్రధాన మంత్రి వ్యవసాయ బీమా పథకాలను పునర్ వ్యవస్థీకరణ చేయాలని, రైతాంగ సమస్యలతో పాటు కార్మిక చట్టాల స్థానంలో నూతనంగా నిర్మించిన లేబర్‌కోడ్స్ వ్యతిరేకంగా సిఐటియు,ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యాయు తదితర సంఘాలతో కలిసి దేశ వ్యాప్తంగా ఆందోళనకు రైతాంగాన్ని సన్నద్ధం చేయాలని ఎఐకెఎస్ నిర్ణయించింది. ఈనెల 21, 22 తేదీల్లో చిలకలూరిపేటలో జరిగిన కౌలు రైతు సంఘం రాష్ట్ర మహాసభలో వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 కౌల్దార్ల చట్టంలో సిసిఆర్‌సి జారీకి భూ యజమాని సంతకం నిబంధనను తొలగించే వరకు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోరాటం నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు మద్ధతు ధర చట్టాన్ని చేయాలని, కౌలు రైతులకు రుణ విముక్తి కల్పించాలని ఇందుకోసం పోరాటాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. శుక్ర, శని వారాల్లో గుంటూరులో నిర్వహించిన అంగన్ వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ 10వ రాష్ట్ర మహాసభలో జాతీయ, రాష్ట్ర నాయకులు కూడా భవిష్యత్తు పోరాటాలపై చర్చించారు. ప్రధానంగా అంగన్వాడీ వర్కర్ల హెల్పర్ల ఉద్యోగ విరమణ తర్వాత గ్రాట్యూటీ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు కోసం పోరాటం చేయాలని నిర్ణయించారు. కనీస వేతనం రూ 26 వేల ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పదోన్నతులు, రవాణాచార్జీలు ఇవ్వాలని మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలకు వ్యతిరేకంగాపోరాడాలని, వైసిపి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలుకు ఉద్యమం చేయాలని మహాసభల్లో నిర్ణయించారు.

ఎవిడి శర్మ

నివాళులర్పిస్తున్న పాశం రామారావు, ఈదా మాధవరెడ్డి, జెవి రాఘవులు

కడ వరకు పేదల కొరకు...

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

కోటిరెడ్డికి అంతిమ యాత్రలో పలువురు నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

సిపిఎం అభిమాని, ఉపాధ్యాయులు జొన్నల కొటిరెడ్డి తన జీవితాంతం పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారని ఆయన మరణం పార్టీకి తీరని లోటని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. శనివారం పెదకాకాని మండలం నంబూరులో కొటిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ గ్రామ కార్యదర్శిగా దీర్ఘకాలం పనిచేశారని, ఉపాధ్యాయ ఉద్యమంలో, గ్రామంలో పేదల ఇళ్ళ స్థలాల సాధన కోసం జరిగిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, గ్రామాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. కొటిరెడ్డి కుటుంబం యావత్తు పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. తొలుత ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి రమాదేవి కోటిరెడ్డి మృతికి సంతాపం తెలిపారు. గకుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, జిల్లా సీనియర్ నాయకులు జొన్నా శివశంకర్, జె.వి.రాఘవులు, సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి ఈదా మాధవరెడ్డి, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధకష్ణ, జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, జిల్లా నాయకులు బి.కొటేశ్వరి, డి.శ్రీనివాసకుమారి, మంగళగిరి పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ, స్థానిక నాయకులు ఎమ్.శ్రీనివాసరావు, వేణు, నాగరత్తమ్మ, వెంకటరెడ్డి, అప్పిరెడ్డి, పెదకాకాని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజి, నాయకులు బి.సాంబయ్య, కె.రాఘవయ్య, బి.బాబురావు, కె.సత్యనారాయణ ఉన్నారు.

చదువుతోనే తలరాత మార్పు

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

చదువుతోనే తలరాత మారుతుందని శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి చెప్పారు. ప్రతిఒక్కరూ చదువుకోవాలని ఆయనకోరారు. పట్టాభిపురంలోని షాదీఖానా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాళి గిరితో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి నిరుపేద ముస్లిం విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. 4 శాతం రిజర్వేషన్లతో ముస్లిం మైనారిటీల ఉజ్వల భవిష్యత్తుకు గత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి బలమైన పునాది వేశారని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ముందు చూపుతో ప్రవేశపెట్టిన ఇంగ్లీషు మీడియంలో ఉచితంగా అందిస్తున్న క్వాలిటీ విద్యను తమ పిల్లలకు అందేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. డిప్యూటీ మేయర్ షేక్ సజీల మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ముంతాజ్ బేగం, జిల్లా ముస్లిం మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ఘని, జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి సమీవుల్లా, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబిదా బేగం, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంలోని ప్రతి పదానికి అర్థం తెలుసుకోవాలి: కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థిని, విద్యార్థులు భారత రాజ్యాంగ పీఠికలోని ప్రతి పదానికి అర్థం తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక నరసరావుపేట లింగం గుంట కాలనీ వద్ద ఉన్న శంకర భారతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ప్రతిని పండిట్ జవహర్లాల్ నెహ్రూ, బాబు రాజేంద్రప్రసాద్ లకు అందిస్తున్న చిత్రపటానికి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, గణతంత్ర రాజ్యాంగ, తదితర పదాలకు అర్థాలను వివరించి పిల్లలకు అర్థమయ్యేలా బోధించారు. పలువురు పిల్లల చేత పీఠికలోని పలు పదాలకు అర్థాలను చెప్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీబాయి దుస్తులతో కుమారి అక్షయ, భవ్య టీం సాంస్కతిక కార్యక్రమాలు, అమూల్య, వర్షిత, శ్రీమంత్, అబ్దుల్ రెహమాన్ తదితరులు భారత రాజ్యాంగం ఆవశ్యకతను తెలిపేలా ప్రసంగించారు. అనంతరం పిల్లల చేత జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్య క్రమంలో మండల రెవెన్యూ అధికారి రమణ నాయక్ ,మండల విద్యాధికారి జ్యోతి కిరణ్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు హేమంత్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **నరసరావుపేట:** భారత దేశానికి రాజ్యాంగం దిశా నిర్దేశం చేస్తుందని, ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందేలా చేసిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎస్పీ వై రవి శంకర్ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా పోలీసు కార్యా లయంలో భారత రాజ్యాంగ పీఠిక ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో రాజ్యాంగ పీఠికను పఠింప చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అదనపు ఎస్పీ(ఏఆర్) రామచంద్రరాజు ఆధ్వర్యంలో ఏఆర్ డీఎస్పీ చిన్ని కృష్ణ పోలీస్ అధి కారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. **పిడుగురాళ్ల :** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గురజాల శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి తెలియజేశారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ సెంటర్ గల అంబేద్కర్ విగ్రహానికి భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. **మాచర్ల :** స్థానిక 25వ వార్డులో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయసాధన కోసం అందరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దళిత బహు జన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక పార్క్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్ర హానికి పాలాభిషేకం చేశారు. కమిషనర్ రమణబాబు పాల్గొన్నారు. చక్రధర్ కాలేజి ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **రొంపిచర్ల:** దళిత, బహుజన హక్కుల పోరాట సమితి (డిబిహెచ్‌పిఎస్) ఆధ్వర్యంలో మం డలంలోని రొంపిచర్ల, నల్లగార్లపాడులలో వేడుకలు నిర్వహించారు. డిబిహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బొడ్రాయి సెంటర్ వరకు భారత రాజ్యాంగ స్ఫూర్తి యాత్ర

ర్యాలీ జరిగింది. **చిలకలూరిపేట:** పట్టణంలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం పాటించామని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాస రావు అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, బోయపాలెం డైట్ పాఠశాల విద్యార్థులు, పాఠశాల పేరెంట్స్, కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. సామాజిక సామరస్యత వేదిక, జాతీయ సంచార జాతుల అభివృద్ధి మండలి, ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక, వారి సంయుక్త విభాగాల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ పార్క్ వద్ద గల డాక్టర్ బి. అర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు ఎ.రవిబాబు, ఎం.శంకర్, టి.సుధాకర్, డి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. **యడ్లపాడు:** మండలంలోని కారుచోల జెడ్పీహైస్కూల్లో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈవో ఎ శ్రీనివాసరావు, గ్రామపెద్దలు జాజుల కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. **వినుకొండ:**వినుకొండలోని స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలికలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా బాలికలు వినుకొండ కోర్టు నందు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సీఐ అశోక్ బాబు,ఎస్ఐ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆయుధాలపై బాలి కలకు అవగాహన కల్పించారు. వినుకొండ బార్ అసోసియేషన్ కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం వినుకొండ నూతన బార్ అసోసియేషన్ హాలు లో గరికిపాటి సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. **క్రోసూరు:** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బీఎస్పీ నాయకులు గనుపల్లి శేఖర్, కెవిపిఎస్ నాయకులు జి.రవిబాబు, కౌలు రైతు సంఘం నాయకులు తిమ్మిశెట్టి. హనుమంతరావు, ఎస్.కె మస్తాన్ పాల్గొన్నారు. **అమరావతి:** మండల పరిధిలోని మును గోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శని వారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎస్.కె.సలావుద్దీన్,ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య తదితరులు పాల్గొన్నారు. **నాదెండ్ల:** మండలంలోని శ్రీ గణపవరం కెల్లంపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. **విజయపురిసౌత్:** ప్రతి ఏటా నవంబర్ 26 నాడు రాజ్యాంగ దినోత్సవం దేశ ప్రజలు ఘనంగా నిర్వహించుకుంటారని యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ ఫెల్లో రాజ్యసభ ప్రొఫెసర్ రవి రంజన్ అన్నారు. నాగార్జునసాగర్ లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.మాల ఐక్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి చీకురుమెల్లి రాంప్రసాద్, స్థానిక ఎమ్మార్పీ ఎస్ నాయకుడు ఊరే మార్క్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

యడవల్లిలో వ్యకాస జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని యడవల్లిలో వ్యకాస జెండా విష్కరణ జరిగింది. స్థానిక ఎస్.సి.కాలనీలో జరిగిన ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా తాళ్లూరి వెంకటరావు హాజరయ్యారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కారుచోల రోశయ్య మాట్లాడుతూ 29వ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు డిసెంబర్ నెల 8, 9, 10 వ తేదీలలో జంగారెడ్డిగూడెం జిల్లాలో జరగనున్నా యని, అధిక సంఖ్యలో రైతులు, కౌలు రైతులు పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు. ఉపాధి లేక రైతులు వలసలు పోతున్నారని, వీటిని వెంటనే నివారించాలని అన్నారు. ఉపాధి పథకం ద్వారా వ్యవసాయ కార్మికులకు రెండు వందల రోజులు పనులు కల్పించాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

శ్రావణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు తగవు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్ : హై కోర్టు మాజీ న్యాయ మూర్తి, హై కోర్టు న్యాయవాది జై భీం భారత్ పార్టీ అధ్య క్షులు జడ శ్రావణ్ కుమార్ పై అధికార పార్టీకి చెందిన లీగల్ సెల్ న్యాయవాదులు కొందరు అనుచిత. వ్యాఖ్యలు చేయ డాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్, న్యాయవాది జొన్నలగడ్డ విజయకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం హై కోర్టు వద్ద న్యాయవాదుల చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

28న పట్టుబడ్డ వాహనాల వేలం

ప్రజాశక్తి-ఈపూరు: ఈ నెల 28న స్థానిక సెబ్ స్టేషన్ ఆవరణలో వేలం వేస్తున్నట్లు సెబ్ ఎస్సై వీరవల్లి సైమన్ తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆదేశాల మేరకు ఈపూరు సెబ్ స్టేషన్ వారి దాడులలో సీజ్ చేసిన వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 11 ద్విచక్ర వాహనాలు, 2 మూడు చక్రాల వాహనాలు వేలం వేస్తున్నామని, ఆసక్తి గలవారు వీటిని ముందుగా పరిశీలించుకోవచ్చుని,వేలంలో పాల్గొనేవారు వెయ్యి రూపాయలు డిపాజిట్ చెల్లించాలని వివరించారు.

29న బహిరంగ వేలం

ప్రజాశక్తి-మాచర్ల : ఈ నెల 29న స్థానిక ఎస్.ఇ.బి స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన వాహనాలను బహిరంగ వేలం వేయనున్నట్లు సిఐ జివి ప్రసాద్‌రెడ్డి తెలిపారు. నాటు సారా రవాణ, తెలంగాణ మద్యం రవాణలో పట్టుబడిన వాహనాలను ఎస్.ఇ.ఓ స్టేషన్ ఆవరణలో ఈ నెల29వ తేదీ ఉదయం బహిరంగ వేలం వేయనున్నట్లు సిఐ తెలిపారు.

ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ పై విచారణ

ప్రజాశక్తి-నూజెండ్ల: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలోని సర్వేనెంబర్ 419/1C లో గల నిషేధిత ప్రభుత్వ భూములను గతంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లు విషయం పై సిఐడి సీఐ జీ తిరుమలరావు, ఎస్ఐ నారాయణరెడ్డి పరిశీలించి రెవెన్యూ సిబ్బందిని విచారించారని తహశీల్దార్ మధుబాబు తెలిపారు.

టిఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టల్ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- నరసరావుపేట:నరసరావుపేట నియోజకవర్గ టిడిపి నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ పోరుబాట వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన సన్న బియ్యంతో భోజనం అందించాలనిశిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనాలను పునర్నిర్మించాలని మినరల్ వాటర్ అదనపు మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.వసతి గృహంలో రీడింగ్ రూములు లైబ్రరీలు స్టడీ టేబుల్స్ కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోండి: కలెక్టరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అందుకు అనుగుణంగా ఎదిగి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ సూచించారు. ప్రతీ వారం పల్నాడు జిల్లా వ్యాప్తంగా 'ఏ డే విత్ కలెక్టరు' కార్యక్రమం అట్టహాసంగా కొన సాగుతుంది. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో అమరావతి, క్రోసూర్, అచ్చంపేట, పెదకూరపాడు జిల్లా పరిషత్తు హైస్కూల్ లో 9,10 వ తరగతి చదువుతూ ప్రతిభ కలిగిన విద్యార్థినీ,విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. తొలుత వారినందరినీ జిల్లా కలెక్టర్ పరిచయం చేసుకున్నారు.భవిష్యత్తులో ఎలాంటి లక్ష్యాలను సాధించడానికి ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని అడిగి తెలుసుకున్నారు.10వ తరగతి పూర్తి చేసిన తరువాత ఉన్నత చదువులు చదువు కొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు పెట్టుకున్న లక్ష్యాలకు చేరుకోవాలని పిలుపు నిచ్చారు. విద్యా, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్న రంగాలను ప్రతీ ఒక్కరూ పొందే అవకా శాలను అందిపుచ్చుకోవాలని వారికి సూచించారు. క్రీడల్లో రాణించడానికి, దేహ దారుఢ్యం పెంచుకోవాలని,పౌష్ఠికాహారం తీసుకోవాలని అన్నారు.

వసతులు లేని వసతి భవనాలు

హాస్టలను సందర్శించిన వినుకొండ టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-వినుకొండ

సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు వసతులు కరువాయని హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి మెరుగైన వస్తువులు కల్పించాలని టిఎన్ఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, నియోజకవర్గ అధ్యక్షులు నర్రా కిషోర్ డిమాండ్ చేశారు. టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలను శుక్రవారం రాత్రి టిఎన్ఎస్ఎఫ్ బందం సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మున్సిపల్ కమిషనర్ పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి-సత్తెనపల్లిటౌన్

మున్సిపల్ కమిషనర్ కె.షమ్మి జన్మదిన వేడుకలు పట్టణంలోని తన కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన కేక్ ను కట్ చేశారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్‌ఫెయిర్‌లో 30 రకాల నమూనాల ప్రదర్శన

ప్రజాశక్తి-యడ్లపాడు: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ లెవెల్ సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయు రాలు జి.శివపార్వతి తెలిపారు. సైన్స్ ఫెయిర్‌ను మండల విద్యా శాఖాధికారి ఎ.శ్రీనివాసరావు, లూథరన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయు రాలు పద్మలత ప్రారం భించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న సైన్స్ ఫెయిర్‌లో దాదాపు 30 రకాల నమూనాలను ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ నమూనాలలో యడ్లపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఎంపికైన 'న్యూ టెక్నిక్ టు ప్రివెంట్ కేన్సర్',' కోకోనట్ కటర్', 'ఎడ్జస్టబుల్ వాష్ బేసిన్'లు బాగా ఆకట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులను ఎంఇఒ అభినందించారు.

ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి-నరసరావుపేట: దేశంలో రాష్ట్రంలో ఇలాంటి పాలకులు వస్తారని అంబేద్కర్ కూడా ఊహించి ఉండరని వైసిపి ప్రభుత్వం రాజ్యాంగ ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తూ రాజ్యాంగాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తోందని టిడిపి నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు.కోటప్పకొండలో అక్రమ మైనింగ్ జరుగుతుంటే అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారని సిబ్బందికీ వాటాలున్నాయనే అనుమానం వస్తోందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా: భారత రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన జగన్ రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కాలరాస్తూ ప్రశ్నించే ప్రజా గొంతు నొక్కి ప్రజాస్వామ్య పాలన సాగిస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వానికి రాజ్యాంగ దినోత్సవం చేసే నైతిక హక్కు లేదని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో సాగుతున్న రాజ్యాంగ వ్యతిరేక పాలనను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

హౌసింగ్ డే కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-తాడికొండ

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అన్నారు. హౌసింగ్ డే సందర్భంగా శనివారం మండలంలోని లామ్ గ్రామంలో జగనన్న కాలనీ లేఔట్‌ను కలెక్టర్ పరిశీలించి అధికారులతో మాట్లాడారు. నిర్మాణాలకు ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించాలని, ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని అన్నారు. ఇళ్ల నిర్మాలను ఆయా ఏజెన్సీలు నిరంతరం పర్యవేక్షిస్తూ వారికి అవసరమైన మెటీరియల్స్‌ను అందించాలన్నారు. లే అవుట్‌లో వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలని అన్నారు. లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన బ్రిక్ యూనిట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. గుంటూరు ఆర్‌డిఓ ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ సాయినాథ్ కుమార్, ఈఈ శంకర్రావు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చీకటి మయంగా ఇళ్లు, రోడ్లు

ప్రజాశక్తి- ప్రత్తిపాడు

జగనన్న కాలనీలో సాయంత్రమైతే చీకటి మయంగా ఉంటుందని, మౌలిక సదుపాయాలు లేక ఇల్లు కట్టుకోని ఇబ్బందులు పడుతున్నామని స్థానిక నివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా పత్తిపాడు మండల పరిధిలోని తుమ్మలపాలెంలో జగనన్న కాలనీ వాసులు అధికారులకు వివరించారు. కాలనీల్లో కరెంటు లేదని, వీది లైట్లు కూడా ఏర్పాటు చేయలేదని తెలిపారు. వర్షాలు పడితే రోడ్లన్ని బురదమయంగా మారుతున్నాయని వాపోయారు. ఇల్లు కట్టుకోమని ఒత్తిడి చేసి ఇప్పుడు కనీస మౌలిక వసుతులు కల్పించక పోవడం దారుణమని డిపిఓ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపిఎం సురేష్ కుమార్ మాట్లాడుతూ కొద్ది రోజుల్లో సమస్యలు పరిష్కారమోతాయని ఓపిగ్గా ఉండాలని తెలిపారు. డిపిఓ కేశ వ రెడ్డి మాట్లాడుతూ గతంలో స్థలం మాత్రమే ఇచ్చారని ఇప్పుడు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.1.80 లక్షలను అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీ రమ్య, హనుమంతుయాదవ్, హౌసింగ్ ఏఈ సురేష్‌కుమార్, విఆర్ ఓ శ్రీ ధర్ కార్యదర్శి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

లే అవుట్‌లలో బ్రిక్ యూనిట్ ప్రారంభిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న తుమ్మలపాలెంలోని నివాసులు

ప్రార్థనామందిరంపై దాడికి ఖండన

ప్రజాశక్తి - తాడేపల్లి

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో ఓ ప్రార్థనామందిరంపై హిందూమతోన్మాదులు ఉగ్రవాదుల వలే రాళ్ళతో దాడిచేసి, మహిళలను అసభ్యకరమైన పదజాలంతో దూషించడాన్ని తాడేపల్లి పాస్టర్స్ తీవ్రంగా ఖండించారు. శనివారం పట్టణంలో మెయిన్‌బజారులో పాస్టర్స్ నిరసన ప్రదర్శన నిర్వహించారు. బైబిలుతో పాటు కరపత్రాలను కూడా కాల్చివేయడం భావప్రకటనాస్వేచ్ఛకు విరుద్ధమని నిరసనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి టౌన్, రూరల్ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు డానియేల్ రాజు, ఎం.జాన్‌డగ్లస్, సిహెచ్.ఆశీర్వాదం, ఎం.అబ్రహాం, ఎస్‌కె.ఆదాం, ఎ.ప్రసాద్, ఎం.విజయకుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

రేపు మహాత్మా పూలే వర్ధంతి సభ

ప్రజాశక్తి -మంగళగిరి

ఈనెల 28వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పాత మంగళగిరి పి వెంకటేశ్వరరావు కళానిలయంలో మహాత్మా పూలే వర్ధంతి సందర్భంగా సభ నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు రేఖ కృష్ణ అర్జునరావు, పి లక్ష్మణరావు, కంచర్ల కాశయ్య శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మహిళలపై హింసను వీడండి

ర్యాలీ నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళలు

ప్రజాశక్తి - చేబ్రోలు

మహిళలపై హింసను వీడాలని మండల పరిషత్ అధ్యక్షులు కొక్కిల గడ్డ సాహితీ అన్నారు. అంతర్జాతీయ మహిళలపై హింసా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాలలో భాగంగా మహిళా పోలీసుల ఆధ్వర్యంలో చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సాంఘిక దురాచాలతో తనను నమ్మి వచ్చిన భార్యను, అమ్మాయిలను క్రూరంగా చంపడం, హింసించడం దారుణమని అన్నారు. ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ లాయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఎరాస్మెంటు చేయటం వలన ఉద్యోగాన్ని పోగొట్టుకున్న మహిళలకు నష్టపరిహారం చెల్లించే పరిస్థితులు ఉంటాయని మహిళలకు రక్షణగా మాత్రం ఉండాలని అన్నారు. నిరాశ్రయులైన మహిళలకు ఐదు రోజులపాటు సఖి వన్ స్టాప్ సెంటర్లో ఐదు రోజులు వసతి కల్పించడం జరుగుతుందని ఈ సహాయాన్ని 181 హెల్ప్ లైన్ ద్వారా పొందవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు (బాలురు) లింగ వివక్షత పై ప్రతిజ్ఞ చేసి మహిళలపై గౌరవాన్ని తెలపారు. కార్యక్రమంలో నల్లపాడు సిడిపిఓ ఉదయలక్ష్మి,చేబ్రోలు ప్రభుత్వ కళాశాల అధ్యాపకురాలు, ఉమన్ ఎన్‌పవర్మెంట్ సెల్ విభాగం నుండి సుభాషిని, కళాశాలవిద్యార్థులు,మహిళా పోలీసులు, అంగన్వాడి వర్కర్స్ డాక్టర్ వైయస్సార్ క్రాంతి పథం క్లస్టర్ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొల్లిపర

మహిళలపై హింస వివక్షతకు వ్యతిరేకంగా మండలంలోని అత్తోట తుములూరు గ్రామాల్లో శనివారం ర్యాలీ నిర్వహించారు లింగ వివక్షతకు ఇక ముగింపు- బాలికల అక్రమ రవాణా అరికట్టండి - మహిళల రక్షణ మన అందరి బాధ్యత- బాల్యవివాహాలను నిషేధించండి - మహిళలపై దాడులను అరి కట్టండి అంటూ ఆయా గ్రామాల పురవీధుల్లో డ్వాక్రా మహిళలు, మహిళలు ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ప్రియదర్శిని వీఆర్వో రామారావు సిసిఎస్ లు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

జిల్లా స్థాయి బేస్ బాల్ అండర్ -14 జట్లు ఎంపిక

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని మందపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుంటూరు జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ -14 బాలబాలికల బేస్ బాల్ జిల్లా జట్ల ఎంపికలు శనివారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొంటారని గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి ప్రతాప్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో హై స్కూల్ స్థల దాత వజ్రాల అప్పిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కె.జయరావు, లాకు పిచ్చయ్య, జి.కోటేశ్వరి, షేక్. మెహబూబి, టి.శివరామయ్య, బి. అనీల్ , పినాకపాణి,సాంబ శివరావు తదితరులు హాజరు అయ్యారు.

మాజీ సైనికోద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

ప్రజాశక్తి-తెనాలి

మాజీ సైనికోద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం శనివారం ఏకగ్రగీవంగా ఎన్నికైంది. స్థానిక కొత్తపేట ఎన్‌జిఓ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో కార్యదర్శి మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. సమావేశంలో అధ్యక్షులు బాబురావు మాజీ సైనికోద్యోగుల పించన్, లైఫ్ సర్టిఫికేట్ల సమర్పణ, వార్షిక నివేదికపై వివరించారు. సంఘ కార్యవర్గం పదవీ కాలం ముగియటంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా షేక్ మహబూబ్ సుభాని, అధ్యక్ష, కార్యదర్శులుగా జి.బాబురావు, వి.మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా డి.రాంబాబు, జాయింట్ సెక్రటరీగా పివి శేఖరరావు, కోశాధికారిగా సిహెచ్‌వి బ్రహ్మం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కెవి రామయ్య ఎన్నికయ్యారు. మరో ఏడుగురిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లను ఎన్నుకున్నారు. మహబూబ్ సుభాని, ఎ.రామచంద్రరావు, వై.యాకుబ్ పర్యవేక్షించారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించారు.

ప్రగడ కోటయ్య చేసిన సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

చేనేత వర్గాల అభ్యున్నతికి ప్రగడ కోటయ్య చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని బిసి సంక్షేమ సంగం తెనాలి నియోజకవర్గ అద్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు అన్నారు. ప్రగడ కోటయ్య వర్ధంతి సందర్భంగా శనివారం బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రగడ కోటయ్య నగర్‌లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల వద్దగల కోటయ్య విగ్రహానికి నివాళులర్పించారు. బిసి నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, డి.సుబ్బారావు, వేణుగోపాల్, కె.బాలాజి. జె.శివరామకృష్ణ, సాయి, మణికంఠ, శేషు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మంగళగిరి: చేనేత నాయకులు ప్రగడ కోటయ్య 27వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణ పద్మశాలి సంఘం కార్యాలయంలో కోటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ చేనేత కార్మికుల కోసం కోటయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు సిహెచ్ కనకయ్య, కార్యదర్శి దామర్ల కుబేర స్వామి, సంఘం నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, జి. చిరంజీవి, ఆర్ పూర్ణచంద్రరావు, జి ధనుంజయరావు, వి.కిషోర్, .జి. మణి పాల్గొన్నారు.

రెయిన్‌బో విద్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక రామలిగేశ్వరపేటలోని రెయిన్‌బో విద్యాలయంలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ సాయిప్రియ పర్యవేక్షణలో నిర్వహించిన ఫెస్టివల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిద రకాల వంటకాలతో అలరించారు. ముఖ్యంగా చిరుధాన్యాలతో చేసిన వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రదర్శనను విద్యాలయం చైర్మన్ డి.ఆదినారాయణ పరిశీలించారు. ఉత్తమ వంటకాలకు బహుమతులుంటాయన్నారు. ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు. న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జ్యోతి వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు చర్యలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పక్కనే కృష్ణానది ఉన్నా తాగునీటికి ఇబ్బంది పడటం బాధాకరమని,తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు యుద్ధ ప్రాదిపదికన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. శనివారం తాడేపల్లి జోనల్ కార్యాలయంలో వాటర్‌వర్క్స్, పబ్లిక్ హెల్త్ కార్పోరేషన్ అధికారులతో ప్రత్యేక రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి ఎద్దడి తీర్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ఈఎల్‌ఎస్‌ఆర్ నిర్మించడానికి ప్రభుత్వం గుర్తించిన స్థలాల్లో ఇబ్బందులు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావడంతోపాటు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎంటిఎంసి కార్పోరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పైపులైను పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి కమిషనర్ యు.శారదాదేవి, డిఈ కృష్ణారెడ్డి, ఎఈలు కిశోర్‌రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

23వ వార్డులో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

ట్యాంకర్‌లో నీళ్లు పట్టుకుంటున్న మహిళలు

పట్టణంలోని 23వ వార్డులో పైపులైన్లు రిపేర్లు కారణంగా గత కొంతకాలంగా నీటిసరఫరాలో అంతరాయం ఏర్పడింది. డొలాస్‌నగర్ తదితర ప్రాంతాల్లో అయితే నాలుగైదు రోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు.శనివారం రివ్యూ సమావేశం సమయంలోనే ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంతంలో సుమారు 2వేల కుటుంబాలు నివసిస్తున్నాయి. కుళాయిల ద్వారా వచ్చే తాగునీరు కూడా సమయాభావం లేకుండా అర్ధరాత్రి, తెల్లవారురుఘామున వస్తుండటంతో తాము నిద్రకు కూడా కరువయ్యామని స్థానికులు వాపోతున్నారు.

కిట్స్‌లో ఘనంగా ఫ్రెషర్స్‌డే

ప్రజాశక్తి-గుంటూరు : కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు విద్యార్థుల కేరింతల మధ్య ఘనంగా జరిగాయి. బి.టెక్‌లో నూతనంగా చేరిన విద్యార్థులకు వారి సీనియర్లు ఘన స్వాగతం పలికగా వేడుకలను కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో ఉన్న సదుపాయాలను ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఉపాది సాధన దిశగానే కాకుండా పారిశ్రామిక వేత్తలుగా స్థిరపడటానికి కావాల్సిన నైపుణ్యాలను అందిస్తామన్నారు. విద్యార్థులు పరిశోధన, నూతన ఆవిష్కరణల దిశగా అత్యంత ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. సెక్రెటరీ శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, తల్లిదండ్రుల ఆశయాలను సాకారం చేసే దిశగా ముందడుగు వేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

ఆ బాధ్యత ఓటరుకే ఉంది

ఓటు ప్రాధాన్యతపై ఆర్‌విఆర్‌లో సదస్సు

మాట్లాడుతున్న తహశీల్దార్ కె.సాంబశివరావు

ప్రజాశక్తి-గుంటూరు : సుపరిపాలనకు అర్హత కలిగిన నాయకుడిని ఎన్నుకునే బాధ్యత ఓటరుకే ఉందని, అందుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవటం తప్పనిసరి అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆర్‌విఆర్‌లో ఓటు హక్కుపై నిర్వహించిన అవగాహన సదస్సులో గుంటూరు తహశీల్దార్ కె.సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఓటు ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్రెడాయ్ ప్రాపర్టీషోకు అనూహ్య స్పందన

ఎమ్మెల్సీ అప్పిరెడ్డిని సన్మానిస్తున్న క్రెడాయ్ ప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు

క్రెడాయ్ గుంటూరు ఛాప్టర్ ఆధ్వర్యంలో స్థానిక రింగురోడ్డులోని, సిద్ధార్థ గార్డెన్‌లో నిర్వహిస్తున్న ప్రాపర్టీ షోకు అనూహ్య స్పందన వస్తోందని క్రెడాయ్ గుంటూరు ఛాప్టర్ అధ్యక్షులు మామిడి రాము అన్నారు. ప్రదర్శనను రెండోరోజైన శనివారం ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతన టెక్నాలజీతో, కస్టమర్లకు నచ్చే విధంగా నాణ్యమైన క్రెడాయ్ ఇండిపెండెంట్ హౌస్‌లు, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ కస్టమర్ల సౌలభ్యం కోసం క్రెడాయ్ ప్రాపర్టీ షో ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. క్రెడాయ్ స్టేట్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ ఆళ్ల శివారెడ్డి మాట్లాడుతూ ప్రాపర్టీ షోకు మంచి స్పందన వస్తోందన్నారు. ఫ్లాట్‌లు బుక్ చేసుకునే వారికి ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తదితర బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్రెడాయ్ తరపున ఛైర్మన్ ఆరుమళ్ల సతీష్‌రెడ్డి, సెక్రెటరీ తియ్యగూర వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

వర్సిటీలో మేధో సంపత్తి ఆవిష్కరణల కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మేధో సంపత్తి ఆవిష్కరణల కేంద్రాన్ని వర్సిటీ విసి పి.రాజశేఖర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మేధో సంపత్తి ఆవిష్కరణల కేంద్రాన్ని ఉపయోగించుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.సిద్ధయ్య, రిజిస్ట్రార్ బి.కరుణ, ఈ.శ్రీనివాసరెడ్డి, విభాగాధిపతి ఎం.గోపికృష్ణ, ప్రాంగణ ఎంపిక సమన్వయకర్త ఎమ్‌డి తేసిఫ్ అహ్మద్ పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మి

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విజయనగరం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ 9వ యూత్ జూనియర్, సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను శనివారం ప్రారంభమయ్యాయి. 45 కిలోలు, 49, 55, 59, 64 కిలోల విభాగాల్లో పోటీలను అర్జున అవార్డు వెయిట్ లిఫ్టర్ నీలంశెట్టి లక్ష్మి ప్రారంభించారు. తొలిరోజు మహిళల విభాగంలో పోటీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్షులు కె.సూర్యనారాయణ వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జాన్సన్ పర్యవేక్షించారు.

విజేతలు : ఉమెన్స్ సబ్ జూనియర్ 45 కిలోల విభాగంలో బి.భార్గవి (విజయనగరం), 49 కిలోల విభాగంలో వి.సుస్మిత (విజయనగరం), 55 కిలోల విభాగంలో టి.లావణ్య (విజయనగరం), 59లో విభాగంలో బి.హారిక (విజయనగరం), 64 కిలోల విభాగంలో వై.యశశ్రీ (విజయనగరం) మొదటి స్థానాల్లో నిలిచారు.

ఉమెన్స్ జూనియర్ 45 కిలోల విభాగంలో బి.రాజేశ్వరి (విజయనగరం), 49 కిలోల విభాగంలో వి.సుస్మిత (విజయనగరం), 55 కిలోల విభాగంలో కె.శివకుమారి (పశ్చిమ గోదావరి), 59 కిలోల విభాగంలో బి.హారిక (విజయనగరం), 64 కిలోల విభాగంలో ఎ.యశశ్రీ (విజయనగరం) విజయం సాధించారు.

ఉమెన్స్ సీనియర్ 45 కిలోల విభాగంలో బి.రాజేశ్వరి (విజయనగరం), 49 కిలోల విభాగంలో ఎన్.స్వప్న (కృష్ణ), 55 కిలోల విభాగంలో కె.శివకుమారి (పశ్చిమగోరావరి), 59 కిలోల విభాగంలో జి.వరోహిత (శ్రీకాకుళం), 64 కిలోల విభాగంలో ఎ.యశశ్రీ (విజయనగరం) గెలుపొందారు.

ముగిసిన అంగన్‌వాడీ రాష్ట్ర మహాసభ

గుంటూరు నగరంలో ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో రెండ్రోజులపాటు నిర్వహించిన అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 10వ మహాసభ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపం నుండి నగరంపాలెం పోలీసు స్టేషన్ వరకూ ప్రతినిధులు, అంగన్‌వాడీలు ర్యాలీ చేశారు. తొలుత ఉదయం నుండి జరిగిన ప్రతినిధుల సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్, అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు, అంగన్‌వాడీ యూనియన్ జాతీయ కార్యదర్శి ఎస్.వరలక్ష్మి తదితరులు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంఘటితంగా ఉద్యమించాలని, పోరాటాల ద్వారానే హక్కులు వస్తాయని చెప్పారు. అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ విధానాలపై పలు తీర్మానాలను మహాసభలో ఆమోదించారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లు ఐక్య పోరాటాలు నిర్వహించాలని, అంగన్‌వాడీలు పోరాటంలో కీలక పెద్దన్న పాత్ర పోషించాలని, కార్మిక వర్గాన్ని కులం, మతం పేరుతో విచ్ఛిన్నం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ముగింపులో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ విభజిత గుంటూరు జిల్లాలో మహాసభ నిర్వహణకు సహకరించిన అంగన్‌వాడీలకు, ప్రజా సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. మహాసభల స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఉద్యమాలు బలోపేతం చేయాలని కోరారు. మహాసభలో ఉదయం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ పీఠికను యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బేబిరాణి చదివి, ప్రతినిధులు, నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకో వాలని పిలుపునిచ్చారు. మహాసభ నిర్వహణకు సహకరించిన అంగన్‌వాడీలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలకు యూనియన్ నాయకులు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందచేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, నాయకులు బి.లక్ష్మణరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమాసుష్మ, దీప్తి మనోజ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు, ఇన్‌సెట్‌లో.. ఎస్.వరలక్ష్మి, దయా రమాదేవి, వై.నేతాజి

అంగన్‌వాడీ హెల్పర్‌కు ఆర్థిక సాయం

రైలు ప్రమాదంలో రెండు కాళ్లూ కోల్పోయి, నగరంలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాపట్ల జిల్లా, వేటపాలెం ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న అంగన్‌వాడీ హెల్పర్ ఇస్తేరాణి హాస్పిటల్ ఖర్చు కోసం యూనియన్ తరపున ఆర్థిక సాయం అందించారు. యూనియన్ రాష్ట్ర మహాసభలకు వచ్చిన ప్రతినిధులు సేకరించిన రూ.18 వేలను సిహెచ్.నర్సింగరావు, సుబ్బరావమ్మ అందచేశారు.

ఇస్తేరాణికి సాయం అందిస్తున్న నాయకులు

నూతన రాష్ట్ర కమిటీ సభ్యులు

ప్రశంసా పత్రాల ప్రదానం

ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, ప్రతినిధులు

గేయాలాపన, నృత్య ప్రదర్శనలో ప్రతినిధులు